

రామచంద్రపురం డిఎస్‌పిగా ప్రసాద్

మంత్రి వేణును కలిసిన డిఎస్‌పి ప్రసాద్

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం డిఎస్‌పిగా టిఎస్ ఆర్‌కె.ప్రసాద్ నియమితులయ్యారు. ఆయన విజయవాడ నుంచి బదిలీపై రామచంద్రపురం వచ్చి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాష్ట్ర బిసి సంక్షేమ శాఖమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటివరకు రామచంద్రపురం డిఎస్‌పిగా పనిచేసిన ఎన్.బాలచంద్ర రెడ్డి శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలికి బదిలీపై వెళ్లారు. అంతకుముందు రామచంద్రపురం డిఎస్‌పిగా అంబికా ప్రసాద్‌ను ప్రకటించినప్పటికీ చివరికి డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.

అభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి పినిపే విశ్వరూప్
- రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎంపీ అనురాధ తదితరులు

ప్రజాశక్తి - అమలాపురం

అభివృద్ధే వైసిపి లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అల్లవరం మండలంలోని ఎంట్రుకోనలో దేవగుప్తం రోడ్డు విస్తరణ పనులకు ఎంపీ చింతా అనురాధ, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయేల్ లతో కలిసి మంత్రి విశ్వరూప్ బుధవారం శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలంలోని బెండమూర్లంక ప్రధానరహదారి గుడ్డివానిచింత నుంచి సామంతకుర్రు వరకు విస్తరించియున్న ఆర్ అండ్ బి రోడ్డును సిఆర్ఎఫ్ విధులతో అభివద్ధి పర్చనున్నట్లు తెలిపారు. ఎంట్రుకోన, దేవగుప్తం, గుండెపూడి, సామంతకుర్రు ఎస్. పల్లిపాలెం. డి. రావులపాలెం గ్రామాల రాకపోకలకు ఈ రోడ్డు చాలా ప్రధానమైనదని ఉప్పలగుప్తం, అల్లవరం మండలాలను ఈ రోడ్డు అనుసంధానం చేస్తుందన్నారు. తొలి దశలో గుడ్డివాని చింత నుంచి డి. రావులపాలెం వంతెన వరకు రోడ్డు విస్తరణ ఉంటుందని, ఎంట్రుకోన లో కాలువపై బ్రిడ్జి నిర్మాణం దేవగుప్తం పొడవునా సిసి రోడ్డు, మిగిలినదంతా బిటి రోడ్డు నిర్మిస్తారన్నారు. డి.రావులపాలెం సెంటర్ నుంచి సామంతకుర్రు వరకు కాలువ పొడవునా కాలువకి రివిట్మెంట్ నిర్మాణం చేయవలసి ఉందని దీనికి ప్రతిపాదనలు చేశామని మంత్రి అన్నారు.

రోడ్డు విస్తరణకు నిధుల మంజూరు

అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధిలో భాగంగా మంత్రి విశ్వరూప్‌తో కలిసి సిఎం జగన్‌ను రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సిఎం జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి అగ్రికల్చర్ మిషన్ సభ్యులు జున్నూరి రామారావు, ఎంపిపి ఇళ్ల శేషగిరిరావు, వైస్ ఎంపిపి వడ్డి గంగ, చెల్లుబోయిన శ్రీను, సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, ఆర్అండ్‌బి డిఇ, ఎఇ అంబేద్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శిథిల వంతెనతో అవస్థలు

శిథిలావస్థలో పుల్లేటికుర్రు - మోడేకుర్రు ల మధ్య వంతెన

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికురు శివారు వ్యాఘ్రేశ్వరం మోడేకుర్రు ల మధ్య వంతెన కూలి ఐదేళ్లు కావస్తోంది. వైసిపి ప్రభుత్వం గత నాలుగేళ్ల నుంచి ఈ వంతెన నిర్మాణం పై దృష్టి సారించకపోవడంతో రెండు మండలాలు ప్రజలు, రైతులు వ్యవసాయ ఉత్పత్తులు తరలించేందుకు నిత్యం అవస్థలు పడుతున్నారు. ఈ వంతెన పై అంబాజీపేట- కొత్తపేట రెండు మండలాలు, పి.గన్నవరం - కొత్తపేట రెండు నియోజకవర్గాలు పుల్లేటికుర్రు - మోడేకుర్రు రెండు పంచాయతీల ప్రజలు జీవన పరిస్థితులపై ప్రభావం చూపుతుంది. రైతులకు, ప్రయాణికులకు ఎంతో ప్రాధాన్యం కలిగిన వంతెన కూలిపోయినా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు.

వంతెన నిర్మాణం చేపట్టాలి

తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టాలి. లేకపోతే రద్దీగా ఉండే రెండు మండలాలకు దగ్గరగా ఉండే ఈ వంతెన కోసం గ్రామస్తులతో ఆందోళన చేపడతాం.

-డివివి.సత్యనారాయణ, మాజీ ఎంపిపి, అంబాజీపేట

జీతాలు పెంచాలని లారీ వర్కర్ల ఆందోళన

పట్టణంలో నిరసన తెలుపుతున్న లారీ డ్రైవర్లు, క్లీనర్లు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలంటూ క్వారీ లారీ వర్కర్ల ఆందోళన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని లారీ వర్కర్ల యూనియన్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన తెలిపారు. తమకు జీతాలు, బేటాలు పెంచమని మార్చి నెలలో ఓనర్లను అడిగినప్పటికీ ఓనర్స్ స్పందించకపోవడంతో సమ్మెలోకి దిగాము అని, సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. అయితే ఇప్పటి వరకు యాజమాన్యం స్పందించకపోవడంతో న్యూ కోనసీమ జిల్లా క్వారీ లారీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ వర్కర్స్ అందరూ సమ్మె చేస్తున్నట్లు సిఐటియూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం తెలియ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ, కరోనా సమయంలో ట్రిప్పులు సరిగ్గా లేవని, జీతాలు పెంచమని వర్కర్స్ అడగలేదన్నారు. ఇప్పుడు పెంచమని అడుగితే మేము పెంచము అనడం చాలా దారుణం అని, నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, 24 గంటలు డ్యూటీ చేస్తున్న వీళ్ళ శ్రమని దోచుకుంటున్నారని అన్నారు. లారీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు శంకర్ చౌదరి అజయ్, దొరబాబు,శ్రీను, లారీ డ్రైవర్ క్లీనర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో శిక్షణకు హాజరైన విద్యార్థులు

వేసవి విజ్ఞాన శిబిరాల్లో కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-అమలాపురం

విద్యార్థులు గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు పూర్తిగా ఉపయోగించుకోవాలని గ్రంథాలయ అధికారి సత్యనారాయణ పిలుపునిచ్చారు. వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా అల్లవరం మండలం గోడి శాఖ గ్రంథాలయం నందు బుధవారం గ్రంథాలయ అధికారి పి. సత్యనారాయణ బైర్రాజు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజులపాటు కొనసాగున్నాయని గ్రంథాలయ అధికారి తెలిపారు.

మట్టి అక్రమ రవాణాపై చర్యలకు డిమాండ్

పెదపట్నంలో స్థానికుల, రైతులు ధర్నా చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

మానేపల్లిలంకలో అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం రైతులు, పెదపట్నం వాసులు కరకట్టపై టెంట్ వేసి ధర్నా నిర్వహించారు. పెదపట్నంకు చెందిన రైతులు, స్థానికులు అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఆల్ కాస్ట్ ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ రిజిస్టర్ (నెం.695) పెదపట్నం వారి స్వాధీనంలో మానేపల్లి పరిధిలో 15 ఎకరాల భూముల్లో 465 మంది రైతులు ఉద్యాన పంటలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని సొసైటీ అధ్యక్షుడు కొండేటి సాయి శంకర్రావు అన్నారు. 2000వ సంవత్సరంలో అప్పటి తహశీల్దార్ 15 ఎకరాల భూమిని రెవెన్యూ స్వాధీ నంలో ఉంచుకునేందుకు ప్రయత్నించగా హైకోర్టు రిట్‌ను డిస్పోజల్ చేసిందన్నారు.. ఆ భూములు సొసైటీ స్వాధీనంలో ఉన్నదని నిర్ధారించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ధర్నాలో సొసైటీ అధ్యక్షుడుతో పాటు గాదే వెంకట్రావు, సొసైటీ రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ మేనేజర్ రాజేష్ సేవలు అభినందనీయం

అవిడి ఎస్‌బిఐ మేనేజర్ రాజేష్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-కొత్తపేట

అవిడి గ్రామ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ రాజేష్ సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. ఆయన బదిలీ అవుతున్న సందర్భంగా అవిడి గ్రామ పెద్దల సమక్షంలో బుధవారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి చంటి, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు రెడ్డి రామకృష్ణ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి రామారావు, నాయకులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని మెర్లపాలెం గ్రామం పంచాయతీ వద్ద ఆర్అండ్‌బి రహదారి రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి గాయాలపాలు అయిన సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి మూడు సంవత్సరాల క్రితం అభివద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు చేయడంతో విద్యుత్ స్తంభం మధ్యలో వచ్చింది. అప్పట్లో గుత్తేదారు విద్యుత్ స్తంభం మార్చడానికి విద్యుత్ శాఖ అధికారులకు రూ.25వేలు డిడిని ఇచ్చారు. సకాలంలో స్తంభాన్ని మార్చకపోవడంతో డిమాండ్ డ్రాఫ్ట్ కాలం చెల్లిపోయింది అప్పటి నుండి స్తంభం అలాగే వదిలేయడంతో అనేకమంది స్తంభాన్ని ఢీ కొట్టి గాయాల పాలవుతున్నారు ఇప్పటికైనా అధికారులు కలగజేసుకుని స్తంభాన్ని మార్చాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

స్తంభాన్ని వేరేచోటకు మారుస్తాం

ఈ విషయం ఇప్పుడే తన దృష్టికి వచ్చిందని గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో స్తంభాన్ని వేరే చోటకు మార్చి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తాం.

-కె.బాపిరాజు,విద్యుత్‌శాఖ, ఎఇ ఆత్రేయపురం

పలుచోట్ల ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ

మండపేట 15వ వార్డులో నేత్ర వైద్య సేవలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల బుధవారం ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురికి వైద్యపరీక్షలు నిర్వహించారు.వివరాలు ఇవి..

మండపేట స్థానిక 15 వార్డులోని మయూరి వృద్ధాశ్రమంలో బుధవారం నిర్వహించిన వైద్యశిబిరంలో 65 మందికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైద్యశిబిరంలో 30 మందికి కంటి చుక్కలు పంపిణీ చేశారు. త్వరలో వీరికి కళ్లద్దాలు అందిస్తామన్నారు. మిగిలిన వాటికి మందులు పంపిణీ చేసారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయిస్తామని ఆప్తాలమిక్ ఎస్.సత్య నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం పేదలకోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులు కావాలని గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అన్నారు. బుధవారం కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. అంగర పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ డి.రత్నకుమారి, డాక్టర్ జె. ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరంలో పలు వ్యాధుల సంబంధించి గ్రామంలోని 95 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అంద జేశారు.అవసరమైన వారికి రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ పి. సురేష్, ఎంఎల్ హెచ్ పి పి.దివ్య, 104 డిఇఒ ప్రసాద్ , టి.మేరీమణి, ఎంఎల్ హెచ్‌పి కె.రమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు వెన్నేటి వెంకటేశ్వర్లు, జివివి.లక్ష్మి, దుర్గ, సుమలత, ఎఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగర లో వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

జొన్నాడలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఫుల్లాన్ ఇండియా వైద్యులు, సిబ్బంది

ఆలమూరు మండలంలోని జొన్నాడలో సర్పంచ్ కట్టా శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి నేతత్వంలో ఫుల్లాన్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్.రాంబాబు, డాక్టర్ సాయి పవన్ సహకారంతో బుధవారం ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో రోగులకు అధిక రక్తపోటు వ్యాధికి పరీక్షలు నిర్వహించి వ్యాధికి తగ్గట్టుగా తగిన జాగ్రత్తలు తెలిపారు. అలాగే సాధారణ వ్యాధులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100 మంది రోగులు పాల్గొని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సహాయకులు భారతి, ఎఎన్‌ఎమ్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అయిదేళ్లు నిండిన పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించి అయిదేళ్ల వయసు దాటిన పిల్లలందరినీ బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు కృషి చేయాలని ఎంఇఒ పి.వర ప్రసాద్ రావు కోరారు బుధవారం పాఠశాల సంసిద్ధతా ప్రణాళిక అనుసరించి ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఇఆర్‌టి ఆదేశాల ప్రకారం అన్ని పాఠశాలలు సెన్సెస్ అప్డేషన్ చేయాలన్నారు. సిఆర్‌పిలు కాంప్లెక్స్ వారీగా విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ జాబితా సిద్ధం చేసుకుని, కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల వారీగా 5 ప్లస్ చిల్డ్రన్స్, ఐదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు వివరాలు సేకరించాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ బడి బయట పిల్లలు ఉండరాదని అన్నారు. ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు సమగ్రమైన సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ లక్ష్మీ కనకదుర్గ, సి.ఆర్.పి. ఆత్మారావు పాల్గొన్నారు.

గ్రామాల్లో విద్యుత్ అంతరాయంతో అవస్థలు

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో గ్రామాల్లో తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతోందని, విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారని జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి, నియోజకవర్గం టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు కాసా విజయసాగర్ అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రోజు రోజుకీ కరెంట్ ఇబ్బందులు పెరిగిపోతున్నాయని అన్నారు. మూడు రోజులుగా వేసవి తాపానికి రోడ్లపై తిరగలేని పరిస్థితి నెలకొందన్నారు. గంటల పాటు విద్యుత్ కోతలు విధిస్తుండటంతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో గృహాలు, వ్యాపారాలుపై ప్రభావం చూపిందన్నారు. ఎండల కారణంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా భారీగా వినియోగం పెరిగిపోయిందన్నారు. జిల్లాలో పలు మండలాల పరిధిలోని గ్రామీణ ఫీడర్లపై విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులుచర్యలుచేపట్టాలన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ర్యాలీలోని గుడిమెరకవీధులు ఉంటున్న సుమారు 2 వందల గృహాలకు తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతోంది. ఈ గృహాలకు సింగ్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినప్పటికీ అవి సరిగ్గా పని చేయకపోవడంతో తరచూ విద్యుత్ అంతరాయం కలుగుతోంది. దీంతో ఆ వీధి వాసులు ఇబ్బందులు గురవుతున్నారు. ఉన్న తాదికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

ప్రతి విద్యార్థి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్‌వి.ఎస్.పరమేశ్వరరావు అన్నారు. కళాశాల్లో 'కెరీయర్ గైడెన్స్' సాంకేతిక శిక్షణ తరగతులను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థీ బిటెక్ స్థాయిలో మొదటి సంవత్సరంలో అభ్యాసం కీలకమన్నారు. మొదటి సంవత్సర దశలోనే ఉజ్వల భవిష్యత్తును నిర్దేశించుకొని, విజయ సోపానములకు అవసరమగు, ఆంగ్ల భాషా నైపుణ్యమునకు, సాంకేతికతలో వస్తున్న వినూత్న మార్పులకునగణంగా, పరిశోధనా అభిలాష అలవరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి అభ్యసించిన ప్రతి విషయమును ప్రయోగాత్మక ధోరణిలో విశదీకరించుట ద్వారా వివిధ ప్రాజెక్టుల రూపకల్పనలకు నాంధి ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఉత్తమ కెరియర్ నిర్ణయించు మెళకువలు, అన్వేషించు విధానాలను సూక్ష్మ పద్ధతిలో విశదీకరించారు. కార్యక్రమంలో కళాశాల విద్యాశాఖాధిపతి డాక్టర్ ఎస్.జయ లక్ష్మి మాట్లాడుతూ, బిటెక్ మొదటి సంవత్సరంలో ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషా నైపుణ్యం సాధించుట ద్వారా వివిధ ప్రాంగణ నియామకాల ఎంపిక సులభతరమ వుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డివిఎన్ఎస్.వర్మ, పాలకవర్గ సభ్యులు రమేష్ రాజు, సందీప్‌లు, ప్రిన్సిపల్ పరమేశ్వరరావు, విద్యాశాఖాధిపతి డాక్టర్ ఎస్.జయలక్ష్మి, కళాశాల టిపిఒ బి.అరుణ్ కుమార్, బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వే పనులు వేగవంతం చేయాలి

వెదురుమూడిలో స్వమిత్వ సర్వే పనులను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

గ్రామాల్లో నిర్వహిస్తున్న స్వమిత్వ సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలని రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని వెదురు మూడి లో ప్రస్తుతం జరుగుతున్న స్వమిత్వ సర్వే పనులను ఆమె పరిశీలించారు. అనంతరం ఇంజినీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. ఇంటి సరిహద్దులు, కొలతలు, వాటి పరిస్థితుల పై ఇంటి యజమానులను అడిగి తెలుసుకున్నారు. సర్వేను ఇంటి యజమానుల సమక్షంలో పారదర్శకంగా సరిహద్దులు నిర్వహించి, వివరాలను నమోదు చేయాలన్నారు. ఆర్‌డిఒ వెంట తహశీల్దార్ కె.సూర్యరావు, మండల సర్వేయర్ డి.నాగేశ్వరరావు, డిఐఒ ఎస్.శ్రీనివాస్, విఆర్‌ఒ లు, సచివాలయ, రెవెన్యూ సిబ్బందిఅన్నారు.

కార్టూ'నిజం'



పూర్తి స్థాయిలో అందని మత్స్యకార భరోసా

సమావేశంలో మాట్లాడుతున్న భీమరాజు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మత్స్యకార సొసైటీలో సభ్యత్వం ఉన్న మత్స్యకారులకు మత్స్యకార భరోసా పూర్తిస్థాయిలో అందలేదనిఅగ్నికుల క్షత్రియ సాధికార సమితి జిల్లా కన్వీనర్ లంకే భీమరాజు ఆరోపించారు. గొల్లవిల్లిలో బుధవారం టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన మత్స్యకార నాయకుల సమావేశం నిర్వహించారు.సమావేశంలో భీమరాజు మాట్లాడుతూ మత్స్యకార సొసైటీలో సభ్యత్వం ఉన్న మత్స్యకారులకు మత్స్యకార భరోసా పూర్తిస్థాయిలో అందలేదన్నారు. ప్రభుత్వం అట్టహాసంగా చెప్పుకుంటున్న మత్స్యకార భరోసా పథకంలో మత్స్యకారులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోని మత్స్యకార గ్రామాల్లో పలు నిబంధనలు పెట్టి మూడు వంతులకు పైగా మత్స్యకారులకు సాయం అందలేదని అన్నారు. టిడిపి హయాంలో 50 ఏళ్ల నిండిన ప్రతి మత్స్యకారునికి పెన్షన్ సదుపాయాన్ని అప్పటి సిఎం చంద్రబాబు కల్పించారని గుర్తు చేశారు. నిబంధనలు తొలగించి ప్రతి మత్స్యకారునికి సాయం అందించాలని లేనిపక్షంలో మత్స్యకారుల నుంచి తీవ్ర వ్యతిరేకత చూస్తారని హెచ్చరించారు.సమావేశంలో మత్స్యకార నాయకులు మల్లాడి వెంకటరమణ, ఆరదాని ధర్మారావు, పలుప్రోలు పోతురాజు, పాలెపు వెంకటేష్, అరదాని శ్రీను, ఆకుల రాంబాబు, లంకే భాస్కరరావు, అంగాని వర్మ, లంకే నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంపిపి భాగ్యలక్ష్మి

వాటర్ ప్యూరిఫయర్ ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ డిస్పెన్సర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కెవి.ప్రసాద్, ఆఫీస్ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కెనాల్ రోడ్డులో బోల్తా పడిన ధాన్యం లోడు ట్రాక్టర్

ధాన్యం ట్రాక్టర్ బోల్తా

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట కాకినాడ ప్రధాన రహదారి కేనాల్ రోడ్డులో బుధవారం ధాన్యం లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తా పడింది. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ట్రాక్టర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి ట్రాఫిక్ ఎస్.ఐ అడపా గరగరావు సిబ్బందితో చేరుకుని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

బైకును ఢీకొన్న ట్రాక్టర్
ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - కాజులూరు

గొల్లపాలెంలో కాకినాడ - కోటిపల్లి రహదారిలో జరిగిన ప్రమాదంలో నామా సత్యనారాయణ తీవ్రంగా గాయపడినట్టు స్థానికులు గొల్లపాలెం పోలీసులు తెలిపారు. కాకినాడ రూరల్ ఎంపిఒగా పనిచేస్తున్న నామా సత్యనారాయణ స్వగ్రామం కాజులూరు వస్తుండగా గొల్లపాలెం శ్రీ రామ నర్సింగ్ హోమ్ మలుపులో కాకినాడ నుండి ద్రాక్షారామం వెళ్తున్న ట్రాక్టర్ వేగంగా వెనుక నుండి ఢీకొనడంతో సత్యనారాయణకు తీవ్ర గాయమైంది. వెంటనే స్థానికులు పక్కనే ఉన్న ఆసుపత్రికి తరలించారు. కేసును గొల్లపాలెం ఎస్ఐ. తులసీ రామ్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క దాడిలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొత్తపల్లి పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో పిచ్చి కుక్క ఇద్దరిపై బుధవారం దాడి చేసింది. ఈ దాడిలో గ్రామానికి చెందిన బాలుడు బొజ్జ మణికంఠ, సానా గోపాలం పిచ్చికుక్క దాడిలో తీవ్ర గాయాల పాలయ్యారు. మణికంఠ స్థానిక కొత్తపల్లి పిహెచ్ సి కి తరలించగా అక్కడ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ పై తరలించారు.గోపాలం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు జైలు

ప్రజాశక్తి-కడియం

భార్య మృతికి కారణమైన భర్తకు కోర్టు రూ.2వేల జరిమానాతో పాటు రెండేళ్ల జైలు శిక్ష విధించి పాములమెట్ట గ్రామానికి చెందిన ఉర్ల సురేష్ తన భార్య ఎస్తేరు రాణి ని వేధించాడు. మనస్థాపం చెందిన ఆమె 2019లో జేగురుపాడు కాలువ వంతెన పై నుంచి గోదావరి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అప్పటి సిఐ బివి.సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో హాజరు పరచగా కోర్టు పై తెలిపిన విధంగా జరిమానా, జైలు శిక్ష విధించిందని పోలీసులు తెలిపారు.

చెరువులో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

పశువులను చెరువులో నుంచి పైకి తోలే క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని గుడ్డిగూడెంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. గుడ్డిగూడెంకు చెందిన ముప్పిడి శ్రీను వత్తి రీత్యా కూలి పని చేస్తూ, తనకున్న పశువులను మేపుకుంటూ జీవిస్తాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం పనికి వెళ్లి వచ్చి అనంతరం తన పాక వద్ద ఉన్న పశువుల మేతకు తోలుకు వెళ్లాడుప. ఈ క్రమంలో పశువులు పానకాల చెరువులోకి దిగి ఎండకు పైకి రాకపోవడంతో వాటిని మేతకు తోలేందుకు శ్రీను చెరువులోకి దిగాడు. ఈ క్రమంలో చెరువులో మునిగిపోయాడు. చుట్టుపక్కల వారు చూసి అతనిని పైకి తీసినప్పటికే శ్రీను మతి చెందినట్లు తెలిపారు. భార్య రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.రామకృష్ణ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, శవ పంచనామా నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రుకి తరలించినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలుగా ఒకరికి వివాహమైనట్లు తెలిపారు.

సమావేశం లో మాట్లాడుతున్న వైద్యురాలు గౌతమి

వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి
రాజపుడి పీహెచ్ సి డాక్టర్ గౌతమి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

వేసవి కాలంలో ఎండలు ఎక్కువగా ఉండుట వలన వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగి ప్రజలు వడదెబ్బకు గురి అయ్యే ప్రమాదం వుందని రాజ పూడి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్. కె.గౌతమి తెలియజేశారు. గురువారం మండలంలోని రాజపూడి పిహెచ్‌సిలో ఆరోగ్య సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్గించాలని ఆదేశం చారు. ఎండ తీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత కూడా 104.9 డిగ్రీల వరకు పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుందనీ, దీనివలన మెదడులోని ఉష్ణోగ్రత ను నియంత్రించే కేంద్రం (హైపోథలామస్) దెబ్బతిని వడదెబ్బకు గురి అవుతారన్నారు. ఎండలో తిరగటం వలన వేడిమికి చెమట పట్టి శరీరంలోని లవణాలు, నీటి శాతం తగ్గి డీ-హైడ్రేషన్‌కు గురి అవుతారనీ ఇది ప్రమాదకరం, ప్రాణాంతకమని తెలిపారు.

యానాం వార్తలు

విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న ఎంఎల్ఎ అశోక్

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం

ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థినీవిద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత సైకిల్స్ లను బుధవారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఉచిత సైకిళ్ల పంపిణీ చేయడానికి ప్రభుత్వం 339 సైకిళ్లు మంజూరు చేసిందని వాటిని విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత సైకిళ్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈఏడాది యానాం నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రభుత్వం అమలు చేయనున్న దృష్ట్యా విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా నాణ్యమైన విద్య బోధించేలా ఉపాధ్యాయులు సంసిద్ధులై ఉండాలని, విద్యార్థులు కూడా ప్రభుత్వ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గిరియాంపేట పెరంత లైవార్ కామరాజర్ హైస్కూల్‌లో-65 సైకిళ్లు దరియాలతిప్ప హైసూల్ లో-28 సైకిల్స్, శారదాప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్-72 సైకిళ్లు, రెయిన్ కోట్‌లను విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎఒ మునిస్వామి,విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్, హెచ్‌ఎంలు దంగేటి త్రిమూర్తులు, సికె పద్మశ్రీ,చిక్కాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

గిరియాంపేట తాగునీటి సమస్యపై ఎంఎల్ఎకు ఫిర్యాదు

గిరియాంపేట వీధుల్లో తాగునీటి సరిగ్గా అందడం లేదని స్థానికులు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కు బుధవారం పిర్యాదు చేశారు.దీనికి స్పందించిన ఆయన సంబంధిత పిడబ్ల్యుడి అధికారులతో మాట్లాడారు. వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆ భూమిని దేవస్థానానికి రాసివ్వలేదు

యానాం శివారు అడవి పొలంలోని తమకు చెందిన భూమిని దేవస్థానానికి రాసి ఇవ్వలేదని కసిరెడ్డి బ్రహ్మానందం కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం ఈ మేరకు పరిపాలనాధికారి మునుస్వామికి, డిటీ సత్య నారాయణకు కసిరెడ్డి శేషాయమ్మ తదితరుల సంతకాలతో వినతిపత్రం అందించారు. దేవస్థానం భూమి అని కొంతమంది ఇస్తున్న ఫిర్యాదులు వాస్తవం కాదని తెలిపారు.

సత్యం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దొరబాబు

దొరబాబు పరామర్శ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నువ్వుల గుంట వీధి సచివాల కన్వీనర్ కొత్తపల్లి సత్యం మాతమూర్తి పాపయమ్మ ఇటీవల మతి చెందడంతో సత్యం కుటుంబ సభ్యులను బుధవారం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు పరామర్శించారు. ఆయన వెంట వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్,ఆగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ,కౌన్సిలర్ విడదాసరి రాజా,కౌన్సిల్ కోఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ,వైసిపి నాయకులు బొడ్డు ప్రకాష్,తాటికొండ పెదకాపు ఉన్నారు.

ప్రమాద ఘటన స్థలంలో సీతారాంపురం వైపు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్

రామకృష్ణ సత్కరిస్తున్న మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షునిగా రామకృష్ణ

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన కుంచే రామకృష్ణ మండల యువత అధ్యక్షుడిగా నియమితులయ్యారు ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ స్వగృహంలో గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన కుంచే రామకృష్ణను గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ప్రకటించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రామకృష్ణను పార్టీ కండువాతో రామకృష్ణను సత్కరించగా, పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తనను మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి కతజ్ఞతలు తెలియజేసి, పార్టీ ప్రతిష్ట కోసం కష్టపడి పనిచేస్తానని రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో లచ్చయ్య దొర మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, కాకినాడ జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, మారిశెట్టి భద్రం, జంపన సీతారామచంద్ర వర్మ, పాలచర్ల సత్యనారాయణ, బదిరెడ్డి అచ్చన్న దొర, మండపాక అప్పన్న దొర, బోదిరెడ్ల సుబ్బారావు, మలిరెడ్డి వెంకట శ్రీధర్ (సిరి) గల్లా రాంబాబు గొరిజాల వెంకన్న దొర, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆల్ క్యాస్ట్ యూనియన్ అధ్యక్షునిగా వెంకటరెడ్డి

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడకు చెందిన ఆల్ క్యాస్ట్ కార్మికుల యూనియన్ అధ్యక్షులుగా రెండోసారి తాడి వెంకట కృష్ణారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే బుధవారం జరగవలసిన ఎన్నికల నియామకంలో భాగంగా రాజమహేంద్రవరం డివిజనల్ కో-ఆపరేటివ్ కార్యాలయం నుండి వచ్చిన ఎమ్.రామభక్తుడు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ ఉండగా వారి సమక్షంలో యూనియన్ సభ్యులు వెంకటరెడ్డిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పరమటి వెంకట్రావు, కార్యదర్శిగా లంక రాజును ఎన్నుకోగా పదవి బాధ్యతలు ఐదు సంవత్సరాలు కొనసాగనున్నట్లు ఎన్నికల అధికారి తెలియజేశారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఆల్ క్యాస్ట్ కార్మికుల యూనియన్ బాధ్యతలు అప్పగించినందుకుగాను ధన్యవాదాలని తెలియజేశారు. యూనియన్ మరింత బలోపేతానికి కషి చేస్తామని వారు అన్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించారు.కార్యక్రమంలో యూనియన్ నెంబర్లు నాగిరెడ్డి ఆదినారాయణ, వీరి గోవిందు, కర్రి సురేష్, గుత్తుల ఏడుకొండలు, గెద్దాడ సత్యనారాయణ, వేల్పూరి రామకష్ణ, తదితర సభ్యులు పాల్గొన్నారు.

మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత

- దిశ పోలీస్ స్టేషన్లలో ఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ జిల్లా ఎస్‌పి ఎస్. సతీష్‌కుమార్ కాకినాడ నగరంలోని జిల్లా దిశ మహిళా పోలీస్ స్టేషన్లను బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దిశా పోలీస్ స్టేషన్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, బాధిత మహిళలు, బాలికల సమస్యలపై స్టేషన్ సిబ్బంది వ్యవహరించే పని తీరును ఎస్‌పికి దిశ పోలీస్ స్టేషన్ డిఎస్‌పి జయరాం ప్రసాద్ వివరించారు. అనంతరం ఎస్‌పి సతీష్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు, బాలికల ఫిర్యాదు లపై తక్షణం స్పందించి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలతో న్యాయ స్థానాల ద్వారా వారికి కఠిన శిక్షలు పడేలా దిశ సిబ్బంది కృషి చేయాలని. పాఠశాలలు, కళాశాలలకు వెళుతున్న బాలికలు, యువతుల భద్రతకై పోలీసు శాఖ ద్వారా అమల్లో ఉన్న సేవలు, దిశా, పోక్సో చట్టాలు, ఈవ్‌టీజింగ్, ఎల్లో ప్మెంట్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు అంశాలపై మహిళా పోలీసుల యొక్క సేవలను ఉపయోగించుకుని విరివిగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్‌పి దిశ సిబ్బందిని ఆదేశించారు. దిశా పోలీస్ స్టేషన్‌కు అనుబంధంగా ఉండే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్, కాకినాడ జిజిహెచ్ ఆవరణలో ఉన్న దిశా వన్ స్టాప్ సెంటర్‌ను ఎస్పీ సందర్శించి ఈ కేంద్రాల యొక్క పనితీరును అక్కడి సిబ్బందితో మాట్లాడి మహిళలు, బాలికల రక్షణ విషయంలో మరింత మెరుగైన సేవలు అందించాలనారు. అనంతరం నిర్మాణంలో ఉన్న దిశా పోలీస్ స్టేషన్ భవనాన్ని, దిశా వన్ స్టాప్ సెంటర్ పక్కా భవన నిర్మాణాన్ని పరిశీలించి తక్కువ కాల వ్యవధిలో రెండూ నిర్మాణం పూర్తిచేసుకుని అందుబాటులోకి వచ్చేలా రోజువారీ జరుగుతున్న పనులను పర్యవేక్షించాలని దిశ డిఎస్‌పిని ఎస్‌పి సతీష్‌కుమార్ ఆదేశించారు. ఆయన వెంట దిశా స్టేషన్ పోలీసు అధికారుచలు సిబ్బంది, ఐసిడిఎస్ పీడీ ప్రవీణ, లీగల్, వైద్య విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దిశ పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్‌పి సతీష్‌కుమార్

కాకినాడ కార్పొరేషన్ సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ మహేష్‌కుమార్

20 నుంచి మేరీ లైఫ్... మేరా స్వచ్ఛ షహర్

పాత వస్తువుల సేకరణకు 14 కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మేరీ లైఫ్.. మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కాకినాడ కార్పొరేషన్ కమిషనర్ ఆర్. మహేష్‌కుమార్ చెప్పారు. కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశం మందిరంలో అధికారులతో కమిషనర్ చర్చించారు. పాత వస్తువుల సేకరణ కోసం కాకినాడ నగరంలోనికాకినాడ నగరంలోని బోట్ క్లబ్ పార్క్, జన్మభూమి పార్క్, సాంబమూర్తి నగర్ లోని లైబ్రరీ బిల్డింగ్ అంబేద్కర్ పార్క్, ఎంజి స్కూల్ ఎదురుగా మాస్టర్ కార్యాలయం, ఏటిమొగ వెహికల్ యార్డ్, జగన్నాధపురం పాత ఈసేవ బిల్డింగ్, ముగ్గుపేట కమ్యూనిటీ హాల్, జ్యోతుల మార్కెట్ ఈ వేస్ట్ సెంటర్, పాత కార్పొరేషన్ కార్యాలయం, కొత్తపేట చిన్న మార్కెట్ వద్ద గల కమ్యూనిటీ హాల్, వార్ఫ్ రోడ్ కమ్యూనిటీ హాల్, బాల భవన్ వద్ద మాస్టర్ ఆఫీస్, వివేకానంద పార్క్, శ్రీనివాస బ్యాంక్ కాలనీ షెడ్ వద్ద ఈ నెల 20వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాత వస్తువులను సేకరించనున్నట్టు తెలిపారు. కార్యక్రమాన్ని పర్యవేక్షిం చేందుకు నోడల్ అధికారులను కూడా నియమించినట్టు కమిషనర్ మహేష్‌కుమార్ తెలిపారు. ఎడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ రెడ్యూస్- రీ సైకిల్ -రీ యూజ్ నినాదంతో చేపడుతున్న కార్యక్రమానికి ప్రజలు కూడా తమ వంతు సహకారించాలని కోరారు. సమావేశంలో డిఇ మాధవీ, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, టిపిఆర్ఒ మానే కృష్ణమోహన్, కార్పొరేషన్ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. **పెద్దాపురం** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు ప్రతి సచివాలయం పరిధిలో పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు, కాగితాలు, అట్టలు పుస్తకాలు, బట్టలు, బూట్లు, చెప్పులు సేకరించాలని మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర తెలిపారు. మేరా లైఫ్ -మేరా స్వచ్ఛ షహర్‌లో భాగంగా రెడ్యూస్ - రీసైకిల్ - రీ యూజ్ (ఆర్ ఆర్ ఆర్) పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసే స్టాల్స్ వద్ద ప్రజలు తమకు పనికిరాని వస్తువులను అందజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనే విధంగా మెప్మా, మున్సిపల్ సిబ్బంది, మహిళలు పట్టణ పరిధిలో బుధవారం నుండి ప్రదర్శనలు, కరపత్రాలు, బ్యానర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రజలందరూ పాల్గొని త్రిపుల్ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పెద్దాపురంలో త్రిపుల్ ఆర్ పై అవగాహన కల్పిస్తున్న కమిషనర్ సురేంద్ర

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గ్రామాల్లో పోలీసుల అవగాహనా సదస్సులు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

జిల్లా ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మండలంలోని కాండ్రేగుల, గోళ్ళలగుంట గ్రామాల్లో జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్ఐ విద్యాసాగర్ గ్రామ ప్రజలకు బుధవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సూర్య అప్పారావు మాట్లాడుతూ తాగి మోటార్ సైకిల్ నడపకూడదని, ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిదంగా వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రి సమయంలో ఆరు బయట లేదా మేడపైన నిద్రించేవారు ఇళ్లకు తాళాలు పటిష్టంగా వేసుకోవాలని, విలువైన వస్తువులు ఒంటిపై ధరించరాదన్నారు. ముఖ్యంగా వేసవి సెలవులకు, వివాహాది శుభకార్యాలకు ఇల్లు విడిచి కుటుంబ సమేతంగా వెళ్లేవారు ముందుగా జగ్గంపేట స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకులో లాకర్స్‌లో భద్రపరుచుకోవాలని కోరారు. ముఖ్యంగా కాలనీలో నిషేధిత పదార్థాలైన గంజాయి, సారా అమ్మకాలు తయారీ వంటి వాటికి పాల్పడితే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామస్తుల్లో నుంచి ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు మొత్తం ఐదుగురితో పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. వీరు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. జగ్గంపేట ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఎవరైనా సారా అమ్మినా, తయారుచేసినా చట్టరీత్యా నేరం అని అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే నాకు సమాచారం ఇవ్వాలని, మీకు ఏ సమస్య అయినా ఉంటే మీకు అందుబాటులో మహిళా పోలీస్ ఉంటారని వాళ్లకు తెలియచేయాలని సూచించారు.

ప్రజలతో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

CHANGE OF NAME

My Old Name is PALLA SIVA. My New Name is PALLA SURESH KUMAR, S/o. Palla Nukaraju, D.No. 29-5-8, Surya Palace Road, Lakshmivarapu peta, Rajamahendravaram - 533104 (Cell No. 99664 87327). Since today onwards I am calling as **PALLA SURESH KUMAR** (New Name).

తాళ్లరేవు ప్రమాద ఘటనా స్థలంలో
యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జాతీయ రహదారి 216 పై తాళ్లరేవులో ఈనెల 14వ తేదీ ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మతిచెందడంతో అధికారులు అప్రమత్త మయ్యారు. నేషనల్ హైవే అధికారులు పోలీసు శాఖ సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు.జాతీయ రహదారి నుంచి గ్రామీణ ప్రాంత రహదారులకు అనుసంధానంగా ఉన్న కోరంగి పంచాయతీ ఘటన ప్రాంతంలో చిన్న బొడ్డు వెంకటరాయపాలెం, సీతారామపురం వెళ్లే రహదారులకు బ్రేకర్లు నిర్మించారు. అదేవిధంగా చొల్లంగి, జి.వేమవరం, పటవల, పోలేకురు, తాళ్ళరేవు రహదారులకు స్పీడ్ బ్రేకర్లను నిర్మించారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొండపై ఓ సన్నివేశంలో విజయ్ దేవరకొండ మురళీ శర్మ శరణ్య లకు సన్నివేశంపై వివరిస్తునన దర్శకుడు శివ

ఇంటి స్థలం దస్తావేజులు పడిపోయినవి

గోపాలపురం మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన షేక్ చాందిని, W/o. షేక్ మొహిద్దీన్ కు గోపాలపురం రెవిన్యూ పరిధిలో **డాక్యుమెంట్ నెంబరు 629/1991**లో 4 సెంట్లు ఖాళీ స్థలం కలదు. ది. 10-5-2023న మేము ఇల్లు మారుచుండగా పడిపోయినవి. దొరికినవారు ఈ అడ్రసుకు, ఫోన్ నెంబరుకు తెలియచేయవలసిందిగా కోరుచున్నాను.

షేక్ చాందిని
W/o. షేక్ మొహిద్దీన్, గోపాలపురం,
గోపాలపురం మండలం, తూ॥గో॥జిల్లా
సెల్: 9505032354

ఎగసిపడుతున్న అలలు
కోతకు గురవుతున్న బీచ్ రోడ్డు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ధ్వంసమవుతున్న బీచ్ రోడ్డు

ఉప్పాడ సముద్ర తీరం ఒక్కసారిగా మార్పు చెందడంతో బుధవారం ఎగసిపడుతున్న అలల తాకిడికి ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్డు కోతకు గురవుతోంది. ఉధృతమైన అలల తాకిడికి రక్షణగా వేసిన రాళ్లు బీచ్ రోడ్డుపైకి చేరడంతో పాటు, అటుగా వెళ్లే వాహనదారులు తడిసిపోవాల్సి వస్తోంది. దీంతో కాకినాడ చేరు కోవాలంటే ఉప్పాడ, కొనపపేట, మూలపేట, తదితర గ్రామాలకు పిఠాపురం మీదగా వెళ్లాల్సి వస్తుందని పలువురు తెలిపారు. శుక్రవారం అమావాస్య కావడంతో అలలు ఇంకా ఎగసిపడతాయని మత్స్యకారులు తెలిపారు.

రత్నగిరిపై ముగిసిన ఖుషి సినిమా సందడి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం దేవస్థానం రత్నగిరి కొండ పైన మంగళవారం నుండి ప్రారంభమైన ఖుషీ సినిమా షూటింగ్ సందడి బుధవారం సాయంత్రంతో ముగిసింది. మైత్రి మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాలో సత్యదేవుని కళ్యాణ ఉత్సవాల ఘట్టాలు సంబంధించిన సన్నివేశాలను దర్శకుడు శివ చిత్రీకరిం చారు. విజయ్ దేవరకొండ, సమంత హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాలో మురళీశర్మ, శరణ్య తదితర నటీనటులు ఉన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా, అనపర్తి మండలం, మహేంద్రవాడ గ్రామం, డోర్ నెం. 10-158 కాపురస్తులయిన సబ్బెళ్ళ వీర వెంకట సత్యనారాయణరెడ్డి, W/o. శ్రీమతి గంగాలక్ష్మి చెందిన **దస్తావేజులు సర్వే నెం. 783/2011, 743/2011, 744/2011,** ది. 04-05-2023వ తేదీన పిఠాపురం నుండి కాకినాడ రూరల్ మండలం, తిమ్మాపురం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ అడ్రస్ నందు సంప్రదించవలెను.

సబ్బెళ్ళ గంగాలక్ష్మి, W/o. సత్యనారాయణరెడ్డి
డోర్ నెం. 10-158, తోట వీధి,
మహేంద్రవాడ, అనపర్తి మండలం
తూర్పుగోదావరి జిల్లా

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌ను నిషేధించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్లాస్టిక్ నిషేధంపై వివరిస్తున్న అటవీ శాఖ అధికారులు

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ ను నిషేధించాలని కోరంగి రేంజర్ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం కోరంగి, దిండి గ్రామాల్లో ప్లాస్టిక్‌ను ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఉన్న ప్లాస్టిక్ పోగుచేసి దగ్ధం చేయించారు. ఈ సందర్భంగా కోరంగి రేంజర్ దుర్గాప్రసాద్ ఏపి అటవీశాఖ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా వైల్డ్ లైఫ్ రేంజ్ కోరింగ, కాకినాడ డివిజన్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధంపై జూన్ 5వ తేదీ వరకు తాళ్లరేవు మండలం లోని పలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోరంగి ఉపసర్పంచ్ కామారెడ్డి భైరవమూర్తి, ఎఫ్ ఎస్ఓలు నాగార్జున, వీరభద్రరావు, ఎఫ్‌బిఒలు మహేష్, ధనుంజయారావు,. గోపీ నాగేంద్ర కుమార్, సుబాని, వరలక్ష్మి, ధనలక్ష్మి, శ్రీప్రియ పాల్గొన్నారు.

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ

ప్రకటన

కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పూర్వపు గుడా) వారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము, కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, తమ్మవరం గ్రామం, సూర్యారావుపేటలోని సర్వే నెం. 331 నందు 12,140.60 చ॥మీ॥ల విస్తీర్ణంలో బీచ్ పార్కు ప్రాజెక్ట్ నిర్మాణపు ప్రతిపాదనల కొరకు కేంద్ర పర్యావరణ అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి నుండి సి.ఆర్.జెడ్ అనుమతులు ఫైల్ నెం. 11/4/2022-IA.III, తేది: 19-4-2023 ద్వారా పొందియున్నారు. సదరు అనుమతుల కాపీలు కేంద్ర పర్యావరణ అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారి వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉన్నాయి.

సం/- **వైస్-ఛైర్మన్**
కావుడా, కాకినాడ

మహిళ హత్య కేసులో దర్యాప్తు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

స్థానికులతో మాట్లాడుతున్న డిఎస్‌పి

మండల కేంద్రం ఆత్రేయపురం దళిత చిన్న పేటలో జరిగిన నక్కా మహాలక్ష్మి హత్య కేసులో బుధవారం రాత్రి కొత్తపేట డిఎస్‌పి కె. వెంకటరమణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు హత్య జరిగిన ప్రదేశంలో స్థానిక ఎస్ఐ సిహెచ్.సుధాకర్ తో కలిసి స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు స్థానికులు మాట్లాడుతూ మహాలక్ష్మి హత్య చేసిన నిందితులను త్వరగా పట్టుకుని న్యాయం చేయాలన్నారు. స్థానిక పోలీసులు కేసుని నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. డిఎస్‌పి మాట్లాడుతూ మహాలక్ష్మి హత్య కేసు దర్యాప్తు వేగవంతంచేస్తామన్నారు.

పురపాలక సంఘం - అమలాపురం

ఆర్.ఓ.సి. నెం. 758/2020-ఇ1 తేది: 17-05-2023

ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్టు టెండరు నోటీసు

అమలాపురం పురపాలక సంఘ పరిధిలో సాధారణ నిధులతో నలభై ఏడు (47) పనులకు రూ. 234.90 లక్షలతో మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో రెండు పనులకు రూ. 35.79 లక్షలతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

టెండరు షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది: 15-05-2023 సా॥ 07.00ల నుండి
ముగింపు తేది: 01-06-2023 సా॥ 04.00ల వరకు

మిగిలిన వివరములు www.tender.apeprocurement.gov.in వెబ్‌సైట్ నందు చూడగలరు.

సం/- **కమిషనరు**
అమలాపురం పురపాలక సంఘం